సాక్షి
బాపట్ల
9
శనివారం । 4 । మే । 2024



క్రోసూరులో సీఎం వైఎస్ జగన్‌ను చూసేందుకు భవనాలపైకి ఎక్కిన జనం



మధ్యాహ్నం 2.00 గంటలకు
పల్నాడు జిల్లా క్రోసూరులో జరిగిన సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభకు పోటెత్తిన జనసందోహంలో ఓ భాగం

క్రోసూరులో జనకెరటం

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు పోటెత్తిన జనం
- మిట్ట మధ్యాహ్నం 44 డిగ్రీల ఉష్ణోగ్రతనూ లెక్కచేయని అభిమానసంద్రం
- మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తామంటూ మిన్నంటిన నినాదాలు
- చంద్రబాబు మేనిఫెస్టోను మేం నమ్మం అంటూ ఛీకొట్టిన ప్రజానీకం
- ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు పేరు చెప్పగానే జేజేలతో కేరింతలు
- ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించుకుంటామంటూ గొంతులు కలిపిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

సాక్షి, నరసరావుపేట: 44 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత అయినా వారి ముఖాల్లో ఎలాంటి అలసట కనిపించలేదు.. అభిమాన నేతను చూసిన ఆనందమే కనిపించింది. అభిమాన తరంగం ముందు భానుడి భగభగలు ఆత్మీయ జల్లులా మారాయి. ఉప్పెనలా తరలివచ్చిన స్టార్ క్యాంపెయినర్లకు ఎండ ప్రభావం అడ్డురాలేదు. జననేత రాకతో క్రోసూరు జనసంద్రమైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. పెత్తందారులకు కొమ్ముకాసి పేదల ఆశలను వమ్ముచేసిన బాబుపై పంచ్ డైలాగులతో జగనన్న విరుచుకుపడుతున్న తీరుకు పల్నాడు ప్రజలు ఫిదా అయిపోయారు. నువ్వే మా నమ్మకం ... మళ్లీ నువ్వే రావాలి జగన్ అంటూ నినదించారు. క్రోసూరు సీఎం జగనన్న సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సీఎం బహిరంగసభలో మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

మీ భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలు

మరో 10 రోజుల్లో జరిగే కురుక్షేత్ర యుద్ధం కేవలం ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకొనే ఎన్నికలు కాదని, మీరు వేసే ఓటు మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలలో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు, పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపేనన్నారు. దీనికి ఫ్యాన్ గుర్తుకే మళ్లీ ఓటేస్తామని ప్రజలు స్పందించారు. ఈ 59 నెలల్లో లంచాలు, వివక్షలేని పాలన అందించామని, ఒక్కసారి ఆలోచన చేసి మంచి జరిగితేనే ఓటు వేయాలని సీఎం జగన్ కోరారు. చంద్రబాబు మేనిఫెస్టో మోసాల పుట్ట అని సీఎం పేర్కొన్నారు. 2014లో ఏం చెప్పాడు, 2014 నుంచి 2019 మధ్య ఎంతటి మోసపూరితమైన పాలన అందించాడో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. 2014 మేనిఫెస్టోను చూపించి అందులో రాసిన హామీలు అమలయ్యాయా అని ప్రశ్నించారు.

సిద్ధమా...

సీఎం వైఎస్ జగన్ బహిరంగసభ వద్దకు చేరుకోగానే జగన్నినాదంతో ఆ ప్రాంతం మారుమోగింది. సీఎం ప్రసంగిస్తున్నంత సేపు నాయకులు, అభిమానులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. ప్రసంగంలో సీఎం సిద్ధమా.. అనే పిలుపునకు సభికులంతా పిడికిలి బిగించి మేమంతా సిద్ధం అంటూ గట్టిగా నినాదాలు చేశారు. చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జగన్ ప్రసంగిస్తున్న సమయంలో గొంతు కలిపి బాబుకు వ్యతిరేకంగా నినదించారు.



నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను పరిచయం చేస్తున్న సీఎం వైఎస్ జగన్



ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావును పరిచయం చేస్తున్న సీఎం



మేమంతా సిద్ధం.. సీఎం వైఎస్ జగన్ ప్రసంగానికి చేతులెత్తి ఆమోదం తెలుపుతున్న జనం



ఫ్యాన్ గుర్తు చూపుతున్న సీఎం వైఎస్ జగన్



ఎండ తాకిడికి హెల్మెట్ ధరించిన మహిళ



జగన్‌ను చూసేందుకు ఉత్సాహపడుతున్న చిన్నారి

శంకరరావు, అనిల్‌లను ఆదరించండి

- నంబూరు శంకరరావు అన్న మంచివాడు మంచి చేయాలనే ఉద్దేశంతో ఉన్నవాడని సీఎం జగన్ అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఓ రెండడుగులు ముందుంటాడన్నారు. తనపై కొంతమంది కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, నా టికెట్ ప్రకటించమని అన్న నన్ను కలసి కోరాడని చెప్పారు. ఆయనను గెలిపిస్తే పెదకూరపాడు ప్రజలకు మరింత మేలు చేస్తాడన్నారు. శంకరరావును మరోసారి ఆశీర్వదించమని సీఎం కోరారు.
- అనిల్ నా తమ్ముడు, యువకుడు, ఉత్సాహవంతుడు మంచి చేయడానికి ముందుకు వచ్చాడు. మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు అనిల్‌పై ఉంచాలని సవినయంగా కోరుతున్నానన్నారు.



మాట ఇస్తే తప్పని మొనగాడు జగనన్న...

మంత్రి అంబటి రాంబాబు



మాట ఇస్తే తప్పని మొనగాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహరెడ్డి అయితే, మాట ఇస్తే మోసం చేసే మోసగాడు చంద్రబాబు నాయుడు. ఐదేళ్ల సుభిక్ష పాలన అందించిన మహోన్నతమైన వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాజకీయాల్లోకి వచ్చిన రోజు నుంచి ఈ రోజు వరకు మేనిఫెస్టోలో చెప్పిన విషయాలను అమలు చేయని దుర్మార్గుడు చంద్రబాబు. గతంలో రైతు రుణమాఫీ అని చెప్పాడు చేశాడా...? నిరుద్యోగ భృతి అన్నాడు ఇచ్చాడా...? ఒక్కటంటే ఒక్కటి చేయలేదు. ఇలాంటి వ్యక్తికి ఓటు వేసేందుకు మనకు వేలు వస్తుందా..? ఉమ్మడి మేనిఫెస్టోలో ఒక పార్టీ కనీసం చేయి కూడా వేయలేదు. శంకరరావు కనీవిని ఎరుగని రీతిలో పెదకూరపాడు ప్రజలు ఓటు వేసి గెలిపిస్తారు. ఉమ్మడి అభ్యర్థి వచ్చిన దారిలో తిరిగి గుంటూరు వెళ్తారు. నంబూరు కుటుంబానికి చేతికి ఎముక లేదు. పేదలకు సేవ చేయాలనే భావన ఉన్న వ్యక్తి శంకరరావు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేయండి. ఉమ్మడి పార్టీ పార్లమెంట్ సభ్యులు నిన్నటి వరకు మన పార్టీలో ఉండి నేడు తుక్కు సైకిల్ ఎక్కారు. కానీ మోసం చేసిన వారిని ప్రజలు తుక్కు తూక్కుగా ఓడిస్తారు. ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలి.

అభివృద్ధి చూసి ఓటు వేయండి...

ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు

2019కు ముందు పెదకూరపాడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమరావతి -బెల్లంకొండ రోడ్డు వేస్తున్నాం. నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు పులిచింతలపై బ్రిడ్జి నిర్మిస్తున్నాం. పెద్దమద్దూరు వద్ద బ్రిడ్జి నిర్మిస్తున్నాను. అన్ని గ్రామాలకు రోడ్లు వేశాను. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే ఇంత అభివృద్ధి చేయగలిగాను. ఆసుపత్రులు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్, దేవాలయాలు అభివృద్ధి చేశాను. రాబోయే రోజుల్లో పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు, తాళ్లచెరువు, మండేపూడి, పీసపాడు ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేస్తాను. పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి ఈ ఎత్తిపోతల పథకాలు నిర్మించి నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరు ఇబ్బందులు లేకుండా చేస్తాను. నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించేందుకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తా. చంద్రబాబు నాయుడుకు ఓటు వేస్తే ప్రభుత్వ పథకాలు పోతాయి. ఇంత అభిమానం చూపిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు.

క్లుప్తంగా

మోడల్ పోలింగ్ బూత్ పరిశీలన

కర్లపాలెం: పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ, స్వీప్ నోడల్ అధికారి వై.పిచ్చిరెడ్డి చెప్పారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మోడల్ పోలింగ్ బూత్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మోడల్ పోలింగ్ బూత్‌ల ద్వారా ఓటు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడబ్ల్యూడీ నోడల్ అధికారి గుణశీల, అసిస్టెంట్ నోడల్ అధికారి వెంకటరావు, ఏపీఎం శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

జనసేన కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరిక



కాకర్లమూడి(వేమూరు): కాకర్లమూడి గ్రామంలోని జనసేన కార్యకర్తలు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు చందు సాంబశివరావు, బొల్లిముంత వెంకటేశ్వర్లు, ఏడుకొండలు పాల్గొన్నారు.

19న టెన్త్ నూతన పాఠ్య పుస్తకాలపై శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి నూతన పాఠ్యాంశాలపై జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఈనెల 19న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ లాం లోని చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ఫిజికల్ సైన్స్, బయాలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్‌పై నిష్ణాతులైన ఉపాధ్యాయులతో కల్పించే శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ పాల్గొనవచ్చునని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే ఉపాధ్యాయులు వారి పేరు, పాఠశాల పేరు, సబ్జెక్టు, ఫోన్ నంబరు వివరాలను 83099 65083, 99480 15701, 97035 79996 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపాలని సూచించారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, ఫణికుమార్, చావా శ్రీనివాస్, జి.వెంకటరావు, ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో జీవన రథచక్రాలు

- ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనంపై ఉద్యోగుల హర్షం
- టీడీపీ హయాంలో ఆర్టీసీ నిర్వీర్యం
- సీఎం జగన్ సాహసోపేత నిర్ణయంతో ఉద్యోగ భద్రత
- జిల్లాలో 1,174 కుటుంబాల్లో ఆనందం



చీరాల ఆర్టీసీ డిపో

చీరాల అర్బన్: ఆర్టీసీ యాజమాన్యం వైఖరిపై కార్మికులు, డ్రైవర్లు నిరసనలు, నిరాహార దీక్షలు చేస్తుండేవారు. అరకొర వేతనాలతో నిత్యం ఆవేదనలో బతుకు చక్రం సాగేది. కాలం చెల్లిన బస్సులతో డ్రైవర్ల తంటాలు అన్నీఇన్నీ కావు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. ఈ సమస్యలకు తెరపడింది. ఎన్నికల హామీ మేరకు.. మూడు నెలల్లో కమిటీని వేసి, ఆరు నెలల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. 2020 జనవరి ఒకటో తేదీ నుంచి అమల్లోకి తీసుకురావడంతో కార్మికులంతా ప్రజా రవాణాశాఖ ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు.

నెరవేరిన దశాబ్దాల కల...

కష్టాల్లో ఉన్న ఆర్టీసీని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రభుత్వంలో విలీనం చేయడంతో కార్మికులంతా ప్రజా రవాణాశాఖ ఉద్యోగులుగా మారారు. ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కలను సీఎం వైఎస్ జగన్ సాకారం చేశారు. బాపట్ల జిల్లాలో అద్దంకి, చీరాల, బాపట్ల, రేపల్లె డిపోలు ఉన్నాయి. వీటిలో బాపట్ల డిపోలో 239, రేపల్లె డిపోలో 261, అద్దంకి డిపోలో 308, చీరాల డిపోలో 352 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అలానే జిల్లా ప్రజా రవాణాశాఖ కార్యాలయంలో 14 మంది పనిచేస్తున్నారు. మొత్తం 1,174 మంది ఉన్నారు. నాలుగేళ్లుగా వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు, బెనిఫిట్స్, అలవెన్స్‌లు ఠంచనుగా అందుతున్నాయి.

నాడు సమ్మె చేస్తే జీతాలు కట్..

ఆర్టీసీ ఇస్తున్న జీతాలు చాలక డ్రైవర్లు, కండక్టర్లు ఇతర కార్మికులు పలు రకాల సమస్యలపై ఎన్నోసార్లు పోరాటాలు, సమ్మెలు, నిరాహార దీక్షలు చేసిన సందర్భాలున్నాయి. గత టీడీపీ ప్రభుత్వం కార్మికులను వేధించి, సమ్మె కాలానికి జీతాలు కట్ చేసి ఉక్కుపాదం మోపింది. టీడీపీ హయాంలో అప్పుల ఊబిలో ఉన్న ఆర్టీసీ సంస్థకు అన్ని కష్టాలే మిగిలాయి. కొత్త బస్సులు లేవు. ప్రభుత్వం నుంచి సాయం అందని ద్రాక్షగా మారింది. ఉద్యోగులకు జీతాలు సక్రమంగా అందేవి కావు. న్యాయ పరమైన డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తే జీతాల్లో కోతలు..మెమోలు ఇచ్చేవారు. పనిభారం ఎక్కువ కావడంతో డ్రైవర్లు, కండక్టర్లు సతమతమయ్యేవారు.

వైఎస్సార్ సీపీ హయాంలో ఇలా..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు కొత్త బస్సులు సమకూరాయి. కారుణ్య నియామకాలు చేపట్టారు. ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. జీతాలు రెట్టింపు అయ్యాయి. ఉద్యోగ భద్రత లభించింది.

లాక్‌డౌన్‌లోనూ ఆగని జీతాలు

కరోనా సమయంలో లాక్‌డౌన్ విధించారు. రెండేళ్లలో సుమారు నాలుగు నెలలకు పైగా బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. ఆ పరిస్థితుల్లో కూడా ఠంచనుగా సిబ్బందికి జీతాలు అందాయి. ఇలా జీతాలు చెల్లించడం చరిత్రలో మొదటిసారి అని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల చిరకాల స్వప్నం హయ్యర్ పెన్షన్ స్కీమ్ వల్ల అందరికీ లబ్ధి కలిగింది. గతంలో కేవలం బేసిక్ రూ.15 వేలు ఉన్న ఉద్యోగుల పెన్షన్‌కు అర్హులయ్యేవారు. ఇప్పుడు అందరికి మేలు జరిగేలా ఆన్‌లైన్‌లోనే ఎంప్లాయీస్ పెన్షన్ ఫండ్ ఆర్గనైజేషన్ వివరాలను అప్లోడ్ చేసే వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. దీనికి 2014 సెప్టెంబర్ 1 నాటికి ఆర్టీసీ ఉద్యోగిగా విధుల్లో చేరిన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజి మెకానిక్‌లు, సెక్యూరిటీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అర్హులయ్యారు.

మంచి చేసిన వైఎస్సార్ సీపీకే ప్రజల ఆదరణ

- ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు
- పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఈవూరి గణేష్ ప్రచారం



ప్రచార రథంపై మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్

నగరం: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు పేర్కొన్నారు. మండలంలోని పెద్దవరం, తోటపల్లి, జిల్లేపల్లి, కొలగానివారిపాలెం, పమిడిమర్రు, ధూళిపూడి, కారంకివారిపాలెం, అద్దంకివారిపాలెం గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్ సీపీ రేపల్లె అభ్యర్థి ఈవూరి గణేష్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి మంచి చేసిన వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్‌ను, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందన్నారు. ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్ సీపీనే ప్రజలు ఆదరిస్తారన్నారు. ఇందుకు నిదర్శనం గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతుండటమన్నారు. నియోజకవర్గ ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్యాను గుర్తుపై ఓటువేసి, గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు మోపిదేవి రాజీవ్, ప్రసాదం వాసుదేవ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం రోడ్‌షో

బల్లికురవ: కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే గ్రామాల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థి జేడీ శీలం అన్నారు. శుక్రవారం సాయంత్రం బల్లికురవ, అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం, కొణిదెన గ్రామాల్లో రోడ్ షో ద్వారా ప్రచారం చేపట్టారు. బాపట్ల ఎంపీ అభ్యర్థిగా తనకు, అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా అడుసుమల్లి కిషోర్‌బాబుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

మద్యం దుకాణాల తనిఖీ

రికార్డులు పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావ్



మేదరమెట్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మేదరమెట్ల, అద్దంకి ప్రాంతాల్లోని మద్యం దుకాణాలను గుంటూరు జోన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావ్ శుక్రవారం తనిఖీ చేశారు. బాపట్ల జిల్లా ఎక్సైజ్ శాఖ ఇప్పటి వరకు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసి, నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి రూ.12,12,650లు విలువ గల 1669.26 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అక్రమంగా మద్యం విక్రయించే వారి సమాచారం 08643 297837 నంబరుకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఆఫీసర్ అరుణకుమారి, సిబ్బంది ఉన్నారు.

ప్రశాంత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు పరిమళసింగ్

బాపట్ల: ఎన్నికలు ప్రశాంతంగా జరపడానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నియమితులైన ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్, ఎస్పీలతో ఢిల్లీ నుంచి భారత ఉప ఎన్నికల కమిషనర్ నితీష్ వియాస్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు ఆరోగ్యకరమైన వాతావరణంలో నిర్వహించేలా జిల్లా ఎన్నికల అధికారి అన్ని చర్యలు తీసుకున్నారని భారత ఎన్నికల సంఘం ఉప కమిషనర్‌కు పరిమళ సింగ్ వివరించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై పలుమార్లు సమీక్షించామన్నారు. ఓటరు స్లిప్‌ల పంపిణీ సజావుగా సాగుతోందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆ దిశగా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని ఈసీఐకి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజాన్ సింగ్ తెలిపారు. సూక్ష్మ పరిశీలకులకు మొదటి దశ శిక్షణ పూర్తయ్యిందని, ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధమయ్యారని చెప్పారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా ఈసీఐకి వివరించారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ అనుసరించి ఓటర్ల తుది జాబితా విడుదల చేశామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలోనే పోలింగ్ యంత్రాల రెండో దశ ర్యాండమైజేషన్ నిర్వహించామని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 68 శాతం వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేస్తున్నామని వివరించారు.

పక్కాగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. ఇప్పటి వరకు రూ.4.87కోట్ల విలువ చేసే మద్యం, ఆభరణాలు, బహుమతులు, ప్రలోభ పెట్టే నగదు తదితరాలను సీజ్ చేశామని వివరించారు. అల్లర్లు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో మరింత బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి ఎన్నికల పోలీస్ పరిశీలకులు కెప్టెన్ అయ్యప్ప, వ్యయ పరిశీలకులు అరుణ్ కుమార్, స్వప్నిల్ సహేబ్ రావు, కనహయ్య పద్దార్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం

- రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమానికే సీఎం జగన్ ప్రత్యేక కృషి
- ఎన్నికల ప్రచారంలో చీరాల అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్



ఆత్మీయ సమ్మేళనంలో ప్రజలకు చేసిన మేలును వివరిస్తున్న అభ్యర్థి వెంకటేష్

చీరాల: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు ఏర్పాటు చేసి, గ్రామ స్వరాజ్యం సాధించారని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 6వ వార్డులో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, 4 వార్డులో కౌన్సిలర్ గోలి జగదీష్ ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడారు. వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పేదల పెన్నిధిగా పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమంతో జనం గుండెల్లో సీఎం జగన్ కొలువుదీరారన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో మంచి జరిగిందో ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి వారికి మెరుగైన సేవలందించామని, ఎటువంటి వివాదాలకు తావులేకుండా ఎమ్మెల్యే కరణం బలరాం సుపరిపాలన అందించారని పేర్కొన్నారు. చీరాల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి సీఎం వైఎస్ జగన్‌కు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి, ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అంతకు ముందు వార్డులోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ ఇంటికి తిరిగి సీఎం జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, సేవాదళ్ సెక్రటరీ గోలి గంగాధర్, దామర్ల శివయ్య, అవ్వారు బాలాజీ, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే జనరంజక పాలన

ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి



గుండె ఆపరేషన్ చేయించుకొని ఆరోగ్యంగా ఉన్న పాప, కుటుంబ సభ్యులతో భద్రారెడ్డి

మేదరమెట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమంతో పాటు అభివృద్ధి పథాన రాష్ట్రాన్ని నడిపించి, జనరంజక పాలన అందించారని ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి పేర్కొన్నారు. మేదరమెట్ల గ్రామంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, వైఎస్సార్ సీపీ పాలనలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి, గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, వైస్ ఎంపీపీ జి.నరేష్‌బాబు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు కోయి అంకారావు, యర్రం రత్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు జజ్జర ఆనందరావు, పేరం నాగలక్ష్మి, మన్నె ఆంజనేయులు (చిన్నబ్బాయి), జంపు వెంకట్రావు, పాదిలి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేదరమెట్లలో భద్రారెడ్డిని వడ్లమూడి శ్రీనివాసరావు అనే వ్యక్తి ప్రత్యేకంగా తన ఇంటికి ఆహ్వానించాడు. 2004లో రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆరోగ్య శ్రీద్వారా గ్రామానికి చెందిన వైవీ సుబ్బారెడ్డి సిఫార్సుతో తన కుమార్తెకు గుండెకు ఆపరేషన్ చేయించామని సంతోషంగా చెప్పాడు. ఇప్పుడు తన బిడ్డ పవిత్ర ఎంతో ఆరోగ్యంగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. అనతరం వారు భద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బ్రాహ్మణుల అభ్యున్నతి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యం



మాట్లాడుతున్న జ్వాలాపురం శ్రీకాంత్

బాపట్ల: రాష్ట్రంలో పేదలకు అండగా నిలిచిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక దేవాదాయశాఖ పరిధిలోని ఫంక్షన్ హాల్ నందు జరిగిన బాపట్ల బ్రాహ్మణ సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరరావుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అఖండమైన మెజారిటీతో గెలిపించి రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని కోరారు. బ్రాహ్మణుల మద్దతు వైఎస్సార్ సీపీకేనని ప్రకటించాలని కోరారు. మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, ఎంపీ నందిగం సురేష్‌ల విజయానికి బాపట్ల బ్రాహ్మణ సమాఖ్య శంఖారావం ఊదాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో బ్రాహ్మణ సంక్షేమం కోసం రూ.7,800 కోట్లు ఖర్చు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెనుకే నడుస్తామని చెప్పారు. సమావేశంలో పాలవరపు పురుషోత్తం, మంగళంపల్లి అంజిబాబు, శర్మ, కోనా విజయ్, పోలూరి ఆంజనేయప్రసాద్, వెంకన్న, మూర్తి పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీలో జాప్యం వద్దు

డీఆర్‌డీఏ పీడీ పిచ్చిరెడ్డి



యూనియన్ బ్యాంకులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న పీడీ పిచ్చిరెడ్డి

కర్లపాలెం: పింఛన్ల పంపిణీలో సాంకేతికంగా ఏర్పడుతున్న జాప్యాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి పంపిణీ చేయాలని డీఆర్‌డీఏ పీడీ వై.పిచ్చిరెడ్డి బ్యాంకు అధికారులకు చెప్పారు. శుక్రవారం ఆయన కర్లపాలెంలోని యూనియన్ బ్యాంకు, గ్రామీణ గోదావరి చైతన్య బ్యాంకులను సందర్శించి పింఛను లబ్ధిదారులతో మాట్లాడారు. తమ అకౌంట్లలో లావాదేవీలు జరిగి చాలాకాలం అయినందున బ్యాంకు అకౌంట్లను అప్‌డేట్ చేయాల్సి వస్తుందని కొంత మంది లబ్ధిదారులు ఆయనకు తెలిపారు. ఈ మేరకు స్పందించిన పీడీ సమస్యను త్వరగా పరిష్కరించి లబ్ధిదారులకు నగదు తొందరగా అందజేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పింఛను నగదు లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లకు జమచేయటం జరిగిందని చెప్పారు. ఈయన వెంట ఏపీఎం శ్రీనివాసరెడ్డి, సీసీలు ఉన్నారు.

పేదల వర్గాల అభివృద్ధే వైఎస్సార్ సీపీ ధ్యేయం

వేమూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు



కాకర్లమూడి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న అశోక్‌బాబు

కాకర్లమూడి(వేమూరు): పేద వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని వేమూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని వెల్లబాడు, కుచ్చెళ్లపాడు, కాకర్లమూడి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎంగా వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయని చెప్పారు. మళ్లీ ఆయనను ముఖ్యమంత్రి చేసుకుందామని గ్రామస్తులను కోరారు. టీడీపీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో ఎండమావి లాంటిదన్నారు. ముఖ్యమంత్రిగా 14 ఏళ్ల కాలంలో చంద్రబాబు ఎంత మందికి ఉద్యోగాలిచ్చారో చెప్పాలన్నారు. వేమూరి అభ్యర్థిగా తనను, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, డేవిడ్ విజయకుమార్, ఎంపీపీ మోహన్, సుబ్బారావు, మోహన్, సర్పంచ్ బుల్లియ్య, బొల్లిముంత గంగా జలం, వెంకట రెడ్డియ్య, శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకట సుబ్బమ్మ, శ్రీనివాసరరావు(కెప్టెన్), వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, పిచ్చిమ్మ, చందు శ్రీనివాసరావు, శ్రీనుబాబు, సజ్జారావు, వెంకటేశ్వరావు, తులసీ భాగవన్, వీర రాఘవయ్య, నాగ శిరిక, కృషి, వెంకటేశ్వర్లు, సిద్దార్థ, రవికమార్, రవి, రాజు, మోహనరావు, దాసుబాబు, మధుబాబు, రవి, రాజు, శివ, వందనం, ప్రేమ, విజయ్, కిరణ్, రాము, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం



మూల్పూరు గ్రామంలో మహిళలతో మాట్లాడుతున్న వరికూటి లక్ష్మి

మూల్పూరు(వేమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యమిచ్చారని వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు సతీమణి వరికూటి లక్ష్మి అన్నారు. అమర్తలూరు మండలం మూల్పూరు గ్రామంలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. వేమూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబును, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి, గెలిపించాలని ఆమె మహిళలను కోరారు.

కన్నపేగు తెంచుకుని..కుక్కలు ఈడ్చుకుని..!



సైడు కాల్వ వద్ద మృత శిశువు

అద్దంకి రూరల్: అప్పుడే పుట్టి మృతి చెందిన పసికందు మృత దేహాన్ని కుక్కలు ఈడ్చుకువచ్చి సైడు కాల్వలో పడేసిన ఘటన శుక్రవారం అద్దంకి పట్టణంలో చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు.. పట్టణంలోని ఉత్తర అద్దంకి దామావారిపాలెంలోని ఓ సైడు కాల్వలో పసికందు మృతదేహాన్ని కుక్కలు ఈడ్చుకు వచ్చి పడేయంతో.. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై రత్నకుమారి ఘటనా స్థలానికి చేరుకుని మగ శిశువు మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు.

క్లుప్తంగా

వేమూరు పరిశీలకులుగా బసవ పున్నారెడ్డి



సాక్షి ప్రతినిధి, బాపట్ల: బాపట్ల నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోదుగుల బసవ పున్నారెడ్డిని వేమూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకునిగా నియమించారు. ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియామకం జరిగింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. బసవ పున్నారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నారు. పిట్టలవానిపాలెం ఎంపీపీగా గతంలో పనిచేశారు. వేమూరు నియోజకవర్గ పరిశీలకునిగా నియమించినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

తనిఖీల్లో రూ.12.50 లక్షలు స్వాధీనం

ముప్పాళ్ళ: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కారులో నగదుతో ప్రయాణిస్తున్న వ్యక్తి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ముప్పాళ్ల ఎస్‌ఐ పి.హజరతయ్య శుక్రవారం తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురు నరసరావుపేట–సత్తెనపల్లి ప్రధాన రహదారిపై పోలీసు సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన మెడబలిమి రాజేష్‌కుమార్ సత్తెనపల్లి నుంచి కారులో రూ.12.50 లక్షల నగదుతో వెళుతున్నట్లుగా గుర్తించారు. నగదుకు సంబంధించి ఎటువంటి రశీదులు లేకపోవటంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఏడులోపు ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయండి

నరసరావుపేట: ఓటరు సమాచార స్లిప్పులను ఈనెల ఏడో తేదీలోపు సంబంధిత ఓటర్లకు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి శివ శంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ స్లిప్పులను త్వరితగతిన అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి స్లిప్పులను అందజేయాలన్నారు. అడ్రస్లు లేని ఎపిక్ కార్డులను సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఓటర్లకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐదో తారీఖున నిర్వహించే సెక్టార్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఈవీఎంల భద్రతపై తగు సూచనలు సలహాలు అందజేసి ఈవీఎం మిషన్ల భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. హోం ఓటింగ్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు వివరాలు అందించాలని తెలిపారు. మాక్ పోలింగ్ ద్వారా వెలువడిన కాగితాలను మిషన్ ద్వారా నాశనం చేయాలని తెలిపారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

రేపు గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం

కారెంపూడి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్టీల ఆత్మీయ సమావేశం మాచర్ల మానుకొండ కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం జరుగుతుందని పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత నాయక్ తెలిపారు. ఈ నేపథ్యంలో గిరిజన నాయకులతో కలసి ఆయన మండలంలోని సుగాలి, ఎరుకల, యానాది కాలనీలలో తండాలలో శుక్రవారం పర్యటించారు. అక్కడ వారిని కలసి సమావేశానికి తరలివచ్చి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఎస్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎస్టీల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. మరింతగా అభివృద్ధి చెందేందుకు ఎస్టీలు ఐకమత్యంగా ఉండి వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పర్యటనలో వివిధ హోదాల ఎస్టీ సంఘాల నాయకులు ప్రతినిధులు సభావత్ రవి నాయక్, రమావతు మాధ్యానాయక్, రమావతు శ్రీను నాయక్, యాకసిరి తిరుపతిరావు, ఎస్.రంగానాయక్, ఎం.బాలోజి నాయక్, ఎం.అంజనీకుమార్ నాయక్, రేఖానాయక్, ఎం.స్వతంత్ర నాయక్, బి.రాము నాయక్, ఎం.సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురికి పదవులు

పట్నంబజారు: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన నంబూరి శ్రీనివాస్‌ను తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ అదనపు ఎన్నికల పరిశీలకులుగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి.

- గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన తుళ్లూరు సూరిబాబును జిల్లా ప్రధాన కార్యదర్శి (ఎలక్షన్)గా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి.
- తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు యువజన విభాగం అధ్యక్షుడిగా కొరివి అజయ్, ఫిరంగిపురం మండల యువజన విభాగం అధ్యక్షుడిగా పోలిశెట్టి శివఅయ్యప్పలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.
- పల్నాడు జిల్లాకు చెందిన ఆరిమండ వరప్రసాదరెడ్డిని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఈమేరకు శుక్రవారం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.



మండలంలోని పెద్దవరం, తోటపల్లి, జిల్లేపల్లి, కొలగానివారిపాలెం, పమిడిమర్రు, ధూళిపూడి, కారంకివారిపాలెం, అద్దంకివారిపాలెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంపీ మోపిదేవి పాల్గొన్నారు. ఇచ్చిన హామీల్ని అమలుచేసి ధైర్యంగా ప్రజల్ని ఓటు అడుగుతున్న పార్టీ వైఎస్సార్ సీపీనేనని స్పష్టం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. –రేపల్లె



దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చారని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని 4, 6 వార్డుల్లో శుక్రవారం ఆయన ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. చీరాల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. –చీరాల

ప్రచార పర్వం



పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు అన్నారు. మండలంలోని వెల్లబాడు, కుచ్చెళ్లపాడు, కాకర్లమూడి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో ఎండమావి అని, దాన్ని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. గతంలోనూ ఇలాగే మోసం చేశాడని విమర్శించారు. –వేమూరు

సాగు భళా.. రైతు కళకళ







- రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన
- ఆర్‌బీకేలతో రైతుల ముంగిటికే ప్రభుత్వ సేవలు
- ఖరీఫ్‌కు ముందుగానే పెట్టుబడి సాయం
- నకిలీ ఎరువులు పురుగు మందులను నివారించేందుకు రేపల్లెలో వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్
- రేపల్లెలో రైతు సంక్షేమానికి రూ.145కోట్ల విడుదల

రైతే దేశానికి వెన్నుముకని గ్రహించిన ముఖ్యమంత్రి జగనన్న వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. వ్యవసాయం దండగన్న చంద్రబాబు మాటలన్నీ అబద్ధాలనీ రుజువు చేస్తూ, పలు సంక్షేమ పథకాలతో సాగును పండుగలా చేశారు. రైతును రారాజు చేశారు. సకాలంలో ఎరువులతో చేనుకు చేవ.. పెట్టుబడి సాయంతో రైతుల చేతికి రొక్కాన్ని అందించారు. రైతాంగ సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశపెట్టి, క్షేత్రస్థాయిలో వాటిని విజయవంతం చేశారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారు.ప్రతి ఏడాది ఖరీఫ్ ముందుగానే పెట్టుబడి సాయాన్ని అందించి చేదోడువాదోడుగా నిలిచారు. రైతులకు ప్రభుత్వ సేవలు గ్రామస్థాయిలోనే అందాలన్న లక్ష్యంతో ఆర్బీకేలను ఏర్పాటు చేశారు. వ్యవసాయ అధికారులను వాటిల్లో అందుబాటులో ఉంచి రైతులకు కావాల్సిన సలహాలు సూచనలు అందించారు. రైతులు అధిక దిగుబడులు సాధించేలా పలు పథకాలు అమలు చేశారు. దీంతో జగనన్న పాలనలో వ్యవసాయ రంగం పండుగలా మారి రైతుల మోముల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. –రేపల్లె రూరల్

సాగుకు ఊతం.. రైతు చేతిలో విత్తం



- వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేపల్లె నియోజకవర్గంలో రైతుల సంక్షేమానికి వివిధ పథకాల రూపంలో రూ.144.91 కోట్లను ఖర్చు చేసి వారి అభివృద్ధికి బాటలు వేసింది.
- నియోజకవర్గంలో 85,719 వేల ఎకరాల సాగు భూమి ఉండగా 16,493 మంది రైతులు ఉన్నారు. నాలుగేళ్లలో రైతు భరోసా పథకం కింద 47,377 మంది రైతులకు రూ.106.32 కోట్లను ఖర్చు చేసింది.
- ఉచిత పంటల బీమా పథకం కింద నాలుగేళ్లలో 7180 మంది రైతులకు రూ.14.44 కోట్లు, వైఎస్సార్ బీమా పథకం కింద 506 మంది రైతులకు రూ.7.41కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ కింద 20,362 మంది రైతులకు రూ.16.74కోట్లు ఖర్చు చేసి రైతులపై ప్రభుత్వం మమకారాన్ని చాటుకుంది.

రైతు భరోసా కేంద్రాలు రైతులకు సేవ



- నియోజకవర్గంలో 76 రైతు భరోసా కేంద్రాల్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి సేవల్ని రైతుల ముంగిటకు చేర్చింది. పలుచోట్ల రైతు భరోసా కేంద్రాలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయి.
- తొలి విడతగా 32 శాశ్వత భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేసింది. ఇప్పటికే 11చోట్ల రైతు భరోసా కేంద్రాలు పూర్తయి రైతులకు విస్తృతంగా సేవలు అందిస్తున్నాయి.
- రైతులకు కల్తీ లేని ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందించాలన్న దృఢసంకల్పంతో నియోజకవర్గ కేంద్రమైన రేపల్లెలో మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో కోటి రూపాయల వ్యయంతో డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకువచ్చింది.

అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌తో పరీక్షలు సులువు



రైతులకు కల్తీ లేని ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందించాలన్న దృఢ సంకల్పంతో పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో కోటి రూపాయల వ్యయంతో డాక్టర్ వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ నిర్మించారు. ఇక్కడ ఎరువులు, పురుగు మందులు, విత్తనాల నాణ్యత పరీక్షలతో పాటు తీర ప్రాంతంలోని రైతులు అధిక పంట దిగుబడులు సాధించేందుకు అవసరమైన భూసార పరీక్షలను చేస్తున్నారు. ఆక్వా సాగు పెంపకానికి అవసరమైన వాటర్ టెస్టింగ్‌ను చేస్తున్నారు. గతంలో భూసార పరీక్షలకు రైతులు బాపట్ల, గుంటూరు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం టెస్టింగ్ ల్యాబ్‌ను రేపల్లెలో ఏర్పాటు చేయడంతో శ్రమ తప్పింది. దీంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



అప్పుల బాధ తప్పింది



రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి సంవత్సరం పంటలు వేసే ముందే పెట్టుబడి సాయంగా రైతుభరోసా ద్వారా నగదును అందిస్తుండటం మాలాంటి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. పంట వేసేందుకు పెట్టుబడి కోసం బయట అప్పులు చేయాల్సిన పరిస్థితులు లేవు. రైతు శ్రేయస్సు కోరుకునే జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి రైతూ అండగా ఉంటాడు.

–నిజాంపట్నం సాంబశివరావు,
బట్టువారిపాలెం, నగరం మండలం

ఆర్బీకేల పనితీరు భేష్



ప్రభుత్వ సేవలను రైతుల ముంగిటకే చేర్చేలా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల పనితీరు చాలా బాగుంది. కేంద్రాల్లోనే పంటల బీమా నమోదుతో పాటు మాకు కావాల్సిన ఎరువులు, పురుగు మందుల విత్తనాలను మేమే ఆర్డర్ చేసుకుంటున్నాం. ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోయిన ప్పుడు జాగు చేయకుండా జగనన్న ప్రభుత్వం పరిహారం సత్వరమే అందించి అండగా నిలవటం మరువలేనిది.

బొలగాని బహదూర్,
దిండి, నిజాంపట్నం మండలం

జగనన్నకు అండగా ఉంటాం



ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. వ్యవసాయశాఖ సిబ్బంది అందుబాటులో ఉండి పంట సాగుపై సలహాలు సూచనలు అందిస్తున్నారు. దీంతో పాటుగా నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు రైతు భరోసా కేంద్రంలో లభిస్తుండటం ఆనందంగా ఉంది.

–బడుగు జార్జి, కౌలురైతు,
గుళ్లపల్లి, చెరుకుపల్లి మండలం

పేదల పక్షపాతి జగనన్న

ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్



ఏట్రావారిపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోన వెంకట్

కర్లపాలెం: పేదల పక్షపాతి జగనన్నకే ఓటు వేయాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ చెప్పారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌లకు మద్దతుగా ఆయన శుక్రవారం ఏట్రావారిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలసి ప్రతి ఇంటికీ వెళ్లారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని తెలిపారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజల్ని మోసం చేసేందుకు మళ్లీ కూటమితో కలసి ప్రజల వద్దకు వస్తున్నాడని తెలిపారు. ప్రజలు గమనించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, గణపవరం సర్పంచ్ దేవరకొండ అంకమ్మ, నాయకులు చీరాల సత్యనారాయణరెడ్డి, ఏట్ర రెడెంకారెడ్డి, మూనగల అయ్యప్పరెడ్డి, పిట్టు వెంకన్నరెడ్డి, మరుప్రోలు శివారెడ్డి, పిట్టు సుబ్బారెడ్డి, ఏట్ర శివారెడ్డి, యారం ఇసాక్, బెనర్జీ పాల్గొన్నారు.

19,095 మందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

నరసరావుపేట: జిల్లాలో ఎన్నికల విధులకు హాజరవుతున్న 19,095మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని, వీరిలో ఇతర జిల్లాలకు చెందిన వారు 2513 మంది ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 5వ తేదీన పీఓలు, ఏపీఓలు, మైక్రో అబ్జర్వర్లు తమ పోస్టల్ బ్యాలెట్‌ను ఎక్కడ ఓటర్లుగా నమోదయ్యారో ఆ నియోజకవర్గంలోనే వినియోగించుకోవాలన్నారు. 6వ తేదీన పోలీసు సిబ్బంది, పల్నాడు జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటర్లుగా నమోదైన వారు ఏ ఆర్‌ఓ దగ్గర దరఖాస్తు చేసుకున్నారో ఆ నియోజకవర్గంలోనే ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బాబుకు ఓటేస్తే కరువు కొనితెచ్చుకున్నట్లే!



రాచపూడిలో వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న హనిమిరెడ్డి

- కొమ్మాలపాడులో ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- ప్రచారంలో పాల్గొన్న హనిమిరెడ్డి కుటుంబ సభ్యులు

అద్దంకి రూరల్: చంద్రబాబునాయుడికి ఓటు వేస్తే వర్షాలు పడక కరువు కొనితెచ్చుకున్నట్లేనని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడులో శుక్రవారం రాత్రి ఆయన భార్య ఆదిలక్ష్మి, మరదలు కైపు సుష్మతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. గ్రామానికి వచ్చిన హనిమిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నవరత్నాలలోని హామీలు 99 శాతం నెరవేర్చారని తెలిపారు. నేడు చంద్రబాబు అమలుకు సాధ్యం కాని హామీల్ని గుప్పించి ఎన్నికల్లో గెలవాలని అనుకోడం అవివేకమని విమర్శించారు. జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకునే ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ విజయం పొందడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రజలంతా జగనన్న వైపే ఉన్నారని ఆయన తెలిపారు. ఎంతమంది కలిసి వచ్చిన జగనన్న గెలుపును ఆపటం సాధ్యం కాదన్నారు. నియోజకవర్గానికి కొత్తగా వచ్చిన తనను, కుటుంబ సభ్యులను ఎంతగానే ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు రుణపడి తీర్చుకోలేనిదన్నారు. ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు మధ్యవర్తులు అవసరంలేదన్నారు. ఏ టైంలోనైనా ఒక్క ఫోన్‌కాల్ చేస్తే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హనిమిరెడ్డి హామీ ఇచ్చారు. గతంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రవికుమార్ నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారని, తమ పార్టీ కార్యకర్త జోలికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే అద్దంకిని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. అనతంరం కొరిశపాడు మండలంలోని రాచపూడిలో హనిమిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టో బూటకం



యనమదలలో ప్రజలకు అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ, పక్కన ఎంపీ అభ్యర్థి సురేష్



చింతపల్లిపాడులో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

- అధికారం కోసమే తప్పుడు హామీలు
- ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు నందిగం సురేష్, యడం బాలాజీ

యద్దనపూడి: అమలుకానీ హామీలతో మరోసారి మోసం చేసేందుకే చంద్రబాబు బూటకపు మేనిఫెస్టోతో ప్రజలముందుకు వస్తున్నాడని.. దాన్ని నమ్మవద్దని బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ తెలిపారు. మండలంలోని చింతపల్లిపాడు, యనమదల, అనంతవరం, సూరవరపుపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావుతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాల అమలుకు రూ.9 లక్షల కోట్లు కావాల్సి ఉంటుందని, అంత డబ్బు చంద్రబాబు ఎక్కడ నుంచి తెస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని అలివికానీ హామీలతో మేనిఫెస్టో విడుదల చేశారని, దీనిపై బీజేపీకి కూడా నమ్మకం లేదని తెలిపారు. 2014లో ఎన్నికలకు ముందు చంద్రబాబు 600 హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదని విమర్శించారు. డ్వాక్రా, రైతురుణమాఫీ చేస్తానని మహిళలు, రైతుల్ని మోసం చేసి చివరికి మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనుడు చంద్రబాబేనని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల ద్వారా ఐదేళ్లల్లో రూ.2.40 లక్షల కోట్లు లబ్ధిదారులకు అందిస్తే రాష్ట్రం అప్పులపాలవుతుందని, మరో శ్రీలంక అవుతుందని టీడీపీ దుష్ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ హామీల్ని అమలుచేస్తే అప్పుడు రాష్ట్రం అప్పులపాలు కాదా ? అని ప్రశ్నించారు. కేవలం ప్రజల్ని మభ్యపెట్టేందుకు అమలుకు సాధ్యం కానీ హామీల్ని గుప్పించారని విమర్శించారు.

సీఎం జగన్‌తోనే పేదలకు న్యాయం

ఈ సందర్భంగా యడం బాలాజీ మాట్లాడుతూ జగనన్నతోనే అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని తద్వారా ప్రతి పేదవానికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ఇంతపెద్ద మొత్తంలో పేదలకు సాయం అందించడం దేశచరిత్రలో ఇదే మొదటిసారని చెప్పారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ కూటమి మాటలు నమ్మి మోసపోవద్దని, మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఓటర్లకు సూచించారు. ఎంపీగా నందిగం సురేష్‌ను, ఎమ్మెల్యేగా యడం బాలాజీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, ఎంపీపీ పులగం రజని, వైస్ ఎంపీపీ ఐమాల శాంసన్, సీనియర్ నాయకులు జంపాని కోటేశ్వరరావు, రావూరి వేణుబాబు, మువ్వల రాంబాబు, సన్నెబోయిన వెంకటప్పయ్య, బండారుపల్లి రామచంద్రబాబు, తేళ్ల చుక్కయ్య, రావి రవి, రాయి పృథ్వీరాజు, మారెళ్ల శ్రీధర్, అంబటి శ్రీనివాసరావు, మండవ శ్రీను, సవరపు వందనం, దొడ్డా బ్రహ్మానందం, కొత్తపల్లి రామకృష్ణ, కొరిటాల సుబ్బారావు, ఒంటెల వెంకట శ్రీను, దామిశెట్టి ఆంజనేయులు, బత్తుల జాన్ నెహ్రూ, కర్లపూడి సుధాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.